షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 15 డిసెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-



## చిత్తశుద్ధితో గురుకులాల

# ప్రక్షాళన

- ప్రతి నెల 10లోపు విద్యా సంస్థలకు నిధులు'
- చిలుకూరులో గురుకుల పాఠశాలను సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి
- గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో కామన్ డైట్ ప్రారంభించిన సీఎం
- గురుకులాల ప్రక్షాళన కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది
- పదేళ్లుగా బీఆర్ఎస్ సర్కారు డైట్ ఛార్జీలు పెంచలేదు
- స్కిల్ వర్సిటీ దేశానికే ఆదర్శం
- ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్స్‌పై సీఎం రేవంత్ ప్రశంసలు

'ఇటీవలే గురుకులాల డైట్ ఛార్జీలు పెంచాం. గురుకులాల బాట కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాం. ప్రైవేటు స్కూళ్ల విద్యార్థులు గురుకులాల విద్యార్థుల కంటే ఎక్కువనే భావన ఉంది. గురుకులాలు అంటే బహుముఖ ప్రతిభకు కేంద్రాలు అనే గుర్తింపు తీసుకురావాలి. గురుకులాల వ్యవస్థను పీవీ నరసింహారావు హయాంలో తీసుకొచ్చారు. టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం ఒకప్పటి గురుకుల విద్యార్థే. మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి కూడా గురుకులాల విద్యార్థే. గురుకులాల విద్యార్థులు ఎందరో ఉన్నతస్థాయికి వెళ్లారు.' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా చిలుకూరులో గురుకుల పాఠశాలను సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు. అనంతరం గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో కామన్ డైట్‌ను ప్రారంభించారు.

3

## 'ఇబ్బందులు రాకుండా ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ

ఆ నియామకాల్లో మాదిగలకు ప్రాధాన్యం'

- ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ అనుకూలమన్న సీఎం రేవంత్ రెడ్డి
- గ్లోబల్‌మాదిగ డే -2024లో పాల్గొన్న సీఎం
- ఇబ్బందులు రాకుండా ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ

3

## దేశానికే ఆదర్శంగా

# కులగణన



- కాంగ్రెస్ ప్రభుత్వ గ్యారెంటీలు పేదలకే అందుతున్నాయ్
- కురుమలు అత్యంత నమ్మకస్తులని తాను ఎప్పుడూ చెబుతూ ఉంటా
- ఊళ్లో భూమి అమ్ముకోవాలంటే ముందు కురుమలకు అమ్ముకోవాలని చెబుతుంటా
- అమ్మలా ఉండే తెలంగాణ తల్లినే తెచ్చుకున్నాం
- ఆ విగ్రహం మన అమ్మకు, అక్కకు ప్రతిరూపం

హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న గ్యారెంటీలు పేదలకే అందుతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అమ్మలా ఉండే తెలంగాణ తల్లినే తెచ్చుకున్నామని అన్నారు.. ఆ విగ్రహం మన అమ్మకు, అక్కకు ప్రతిరూపమని పేర్కొన్నారు. దేశానికే ఆదర్శంగా కులగణన చేపడుతున్నామని వివరించారు. 98 శాతం కులగణన జరిగిందని వెల్లడించారు. హైదరాబాద్‌లోని కోకాపేట్‌లో కురుమ భవన ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ పాల్గొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కురుమల నిజాయితీని, గొప్పతనాన్ని ముఖ్యమంత్రి కొనియాడారు. కురుమలు అత్యంత నమ్మకస్తులని - మిగతా3లో



## దేశ ఐక్యతకు రాజ్యాంగమే ఆధారం

- దానిని దెబ్బతీసేందుకు విషబీజాలు: మోదీ
- భారత రాజ్యాంగానికి 75 ఏళ్లు పూర్తి
- ఇవి యావత్ దేశం గర్వపడే క్షణాలు: ప్రధాని మోదీ
- "దేశాభివృద్ధిలో మహిళల పాత్ర ఎనలేనిది
- మహిళలకు అన్ని రంగాల్లోనూ గౌరవం దక్కాలి
- ప్రజల మధ్య ఐకమత్యం దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది

## కేసీఆర్ పాలనలో హాస్టళ్లలో

# దుర్భర దయనీయ పరిస్థితులు

- సంక్షేమ పథకాల అమలుపై మంత్రి పొంగులేటి షాకింగ్ కామెంట్స్
- పిల్లలను పాత కోళ్ల ఫారం షెడ్లలో పాడుపడిన భవనాల్లో ఉంచారు
- సకల సదుపాయాలతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం జరుగుతోంది
- ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో కొన్ని అమలు చేయలేకపోయామని ఇది వాస్తవం
- కేసీఆర్ ప్రభుత్వ ఆర్థిక దోపిడీ కారణంగా సంక్షేమ పథకాలు అమలుకు కాస్త ఆలస్యమైంది



ఖమ్మం

కేసీఆర్ పాలనలో హాస్టళ్లలో దుర్భర దయనీయ పరిస్థితులు ఉన్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. పిల్లలను పాత కోళ్ల ఫారం షెడ్లలో పాడుపడిన భవనాల్లో ఉంచారని అన్నారు. సరైన భోజనం పెట్టలేదు దయనీయ స్థితిలో పేద పిల్లలు అవస్థలు పడ్డారని అన్నారు. ఈ పరిస్థితి చూసి చలించిన ముఖ్యమంత్రి- మిగతా3లో



## దేశంలో ఈ నాలుగు రాష్ట్రాల్లోనూ అత్యధిక రోడ్డు ప్రమాదాలు..!

- వెల్లడించిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ..!
- రోడ్డు ప్రమాదాల్లో ఏటా 1,78,000 మంది ప్రాణాలు కోల్పోతున్నారు
- వీరిలో 60 శాతం మంది 18-34 ఏళ్ల మధ్య వయస్కులే
- ప్రమాదాల సంఖ్య తగ్గింపు విషయాన్ని పక్కనపెడితే.. పెరిగిందన్న విషయం ఒప్పుకోవడంలో తనకు ఎలాంటి సందేహం లేదు
- ప్రమాదాల్లో ఇంత మంది చనిపోతున్నాయని చట్టానికి ఎవరూ పడడం లేదు

## కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం..

# గురుకుల విద్యార్థులకు శాపం

- మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు
- గురుకుల విద్యార్థులకు శాపంగా మారింది
- ప్రభుత్వ నిర్లక్ష్యం అభం, శుభం తెలియని గిరిజన బిడ్డకు శాపంగా మారింది
- తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగుల్చుతున్నది



హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం.. గురుకుల విద్యార్థులకు శాపంగా మారిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో అనారోగ్యం పాలై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని లీలావతిని హరీశ్‌రావు పరామర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. వికారాబాద్ జిల్లా తాండూరు గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఈ నెల 10న కిచిడీ తిని 15 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. మంచి ఆసుపత్రికి పంపకుండా హాస్టల్‌లో ఉంచి - మిగతా3లో

## అప్పుడు సావర్కర్ అలా ఇప్పుడు బీజేపీ ఇలా

- రాజ్యాంగం విషయంలో వారి తీరు విడ్డూరం'
- రాజ్యాంగం స్థానంలో మనుస్మృతి ఉండాలని వీడీ సావర్కర్ చెప్పారు
- బీజేపీ రాజ్యాంగాన్ని రక్షిస్తానడం విడ్డూరం
- లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ



## రాష్ట్ర ప్రజల మనోభావాలను

# దెబ్బతీసే దిశగా ముఖ్యమంత్రి చేష్టలు

అందరి సమన్వయం సహకారంతోనే ఆనాడు తెలంగాణ తల్లికి రూపకల్పన

ఏడాది పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడింది

అక్కరకు రాని పనులతో కాలక్షేపం చేసే దిశగానే కాంగ్రెస్ పాలన

ఇచ్చిన హామీల అమలు పై దృష్టి పెట్టాలి

బిఆర్ఎస్ నేత అడ్వకేట్ జేడి.సుమన్

**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి డిసెంబర్ 14** :తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 9 న ఆవిష్కరించిన విగ్రహాన్ని తెలంగాణ తల్లి అనడం రాష్ట్ర ప్రజల మనోభావాలను దెబ్బతీయడమేనని మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ నేత,న్యాయవాది జేడి సుమన్ పేర్కొన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ గత చరిత్రను తుడిచేయాలని చూసే వారు చరిత్ర హీనులుగా మిగిలిపోతారని అన్నారు. వట్టికోట ఆళ్వార్ స్వామి, దాశరథి తెలంగాణ తల్లి ప్రతి రూపాన్ని తమ కవితలు, రచనల్లో తెలిపారని గుర్తుచేశారు. దానికి అనుగుణంగా ఉద్యమ నేత కేసీఆర్ తో పాటు, ఉద్యమకారులు,కవులు, రచయితలు,కళాకారులు అందరి సమన్వయంతో తెలంగాణ తల్లికి రూపకల్పన చేశారని గుర్తు చేశారు.ఇపుడు కాంగ్రెస్ గుర్తుతో ప్రభుత్వం రూపొందించిన ఆ తల్లి తెలంగాణ ప్రజలకు మింగుడు పడదని అన్నారు.సంస్కృతీ, సంప్రదాయాలకు జీవోలు ఉండవని స్పష్టం చేశారు.గత విగ్రహం చూస్తే ఆరాధన భావం కలిగి అందరినీ ఆకర్షించే విధంగా ఒక దేవత మాదిరిగా రూపాంతరం పొందిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రాజకీయాల కుట్రతో తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలు మారుస్తూ తెలంగాణ గీతం కూడా మార్చడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కేవలం రాజకీయ దురుద్దేశంతోనే విగ్రహం మార్పు జరిగిందని కెసిఆర్ పై ఉన్న కోపంతో కక్షపూరితంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి మళ్లీ కొత్తగా తయారు చేయడం పట్ల ప్రజల్లో వ్యతిరేక భావన నెలకొన్నదని అన్నారు. ఉద్యమ కాలంలో ప్రజల గుండెల్లో ఉన్న వాటిని ఎవరు చేరిపేయాలేరని హెచ్చరించారు ఈ రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కుంటుపడిపోతుందని ఇప్పటి వరకు ప్రజా సమస్యలు గాలికి వదిలి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు.ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు గతంలో ఉన్న సంక్షేమ పథకాల పేర్లు మార్పు చేయడం సొల్లు కబుర్లు చెప్పడానికి కాలం సరిపోతుందని ఇప్పటి వరకు ఎలాంటి అభివృద్ధి చేయలేదని తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్పు చేయవలసిన అవసరం ఏమొచ్చిందని ఆయన ప్రశ్నించారు.ఈ రాష్ట్రం అప్పుల రాష్ట్రంగా ఉందని చెప్పిన ముఖ్యమంత్రి ఎందుకు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ అనవసరమైన పనులు చేస్తున్నాడని ప్రశ్నించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి గత



ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆరు మోసాలు, 420 అబద్ధాలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఇప్పటికి ఏ ఒక్క హామీని కూడా పూర్తి స్థాయిలో అమలు చేయకుండా ఈ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని తుపాకీ రాముడు చెప్పే మాయ మాటలు ముఖ్యమంత్రి మానుకోవాలని ఆయన సూచించారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలని లేనియెడల ప్రజాగ్రహానికి గురికాక తప్పదని, ఇలానే పాలనను కొనసాగించి కాలక్షేపం చేయాలని చూస్తే మీరు చేసే వికృత చేష్టలకు బి ఆర్ ఎస్ పార్టీ అడుగడుగునా అడ్డు కట్టలు వేసి ప్రశ్నిస్తునే ఉంటుందని హెచ్చరించారు.

## మెట్ పల్లి మైనార్టీ హాస్టల్ లను

# పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్





**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి డిసెంబరు 14:** మెట్ పల్లి మైనార్టీ బాలుర పాఠశాల కళాశాలల్లో ఏర్పాటు చేసిన నూతన మెనూ ను జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పిల్లలు ఉన్నతంగా చదువుకొని ఉన్నత పదవులు అధిరోహించాలని అన్నారు. ప్రభుత్వం మెనూ చార్జీలు 40 శాతం మేర కాస్మోటిక్స్ 200 శాతం మేర పెంచి విద్యపై తమకున్న విధానాన్ని తెలుపకనే తెలిపిందని అన్నారు. ఈ విధమైన హాస్టల్ లలో తెలంగాణలో తప్ప దేశంలో మరి ఏక్కడ లేవని తెలియజేశారు ప్రభుత్వ విధానాన్ని విద్యార్థులు చక్కగా ఉపయోగించుకోవాలని అన్నారు అంతేకాక ఆయన విద్యార్థులతో మమేకమై వారి బాగోగులు తెలుసుకున్నారు అనంతరం పాఠశాలలోని క్లాస్ రూమ్ లు స్టోర్ రూమ్ మూత్ర శాలలు కిచెన్ డైనింగ్ హాల్ మరియు డార్మెటరీ ని తనిఖీ చేసి సంతోషాన్ని వ్యక్తపరిచారు పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలను చూసి ఆయన మైమరిచి వారిని అభినందించారు . ముఖ్యంగా విద్యార్థులు ప్రదర్శించిన పిరమిడ్ లను కొనియాడారు అనంతరం ఓటు కమిటీ హెల్త్ కమిటీలతో సమావేశమై వివరాలు అడిగి తెలుసుకున్నారు అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి మూడు గంటల పాటు పాఠశాలలో గడిపిన ఎస్పీ ఇక్కడి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నందుకు ప్రిన్సిపాల్ ను అభినందించారు. వీరితో పాటు మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టి మోహన్ డిఎస్పి ఏ రాములు సిఐ ఏ నిరంజన్ రెడ్డి కళాశాల ప్రిన్సిపల్ కే తిరుపతి కో ఆర్డినేటర్ లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## షాపూర్ నగర్ ఈఎస్ఐ ఆసుపత్రి లో రోగుల అవస్థలు వర్ణనాతీతం




**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి డిసెంబరు 14:** తిరిగి తిరిగి రోగాలు ఎక్కువ అవుతున్నాయి కానీ,ఉన్న రోగానికి మాత్రం చికిత్స చేయటం లేదని షాపూర్ నగర్ ఈఎస్ఐ ఆసుపత్రిలో రోగులు ఆవేదన వ్యక్తం చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల ఈ ఎస్ ఐ ఆసుపత్రికి వచ్చే రోగులు, అవుట్ పేషెంట్ లు సిబ్బంది, డాక్టర్ల పనితీరు పై ఆందోళన చేశారు. జీడిమెట్ల ఈఎస్ఐ డిస్పెన్సరీ లో కనీసం సమయ పాలన పాటించకుండా, దుర్భాశలాడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ల ను కలిసేందుకు వెళ్తే సిబ్బంది దురుసు గా ప్రవర్తించడమే కాకుండా ఉదయం నుండి సాయంత్రం వరకు బైట నిలబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోగుల పట్ల సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. సిబ్బంది వారికి ఇష్టమొచ్చిన సమయంలో విధులకు వస్తారని,మధ్యాహ్న భోజన సమయం 2 గంటల పైగా తీసుకుంటారని,గంట ముందే డిస్పెన్సరీ మూసి వేసి వెళ్తారని చెబుతున్నారు శనివారం మధ్యాహ్నం వరకు ఆసుపత్రి సమయం ఉన్నా, మందులు లేవంటూ ఇవ్వకుండా ఆసుపత్రి మూసేశారని తెలిపారు. ఒక్క సారి ఆసుపత్రిలో వైద్యం కోసం వస్తే నెల రోజుల వరకు తిరిగినా మందులు లేవని సిబ్బంది తిప్పి పంపిస్తున్నారని ఆందోళన చేశారు. ఈఎస్ఐ లో కార్మికులకు సకాలంలో వైద్య సేవలు అందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ,అధికారులు స్పందించి ఇలాంటి నిర్లక్ష్యపు వైద్యులను, సిబ్బందిని తప్పించాలని కోరారు.

## సహ చట్టం సాధన కమిటీ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అలువాల ఉమేష్ చందర్





**షణ్ముఖ వెలుగు మరిపెడ ప్రతినిధి డిసెంబరు 14:** హన్మకొండ లో జరిగిన సమావేశంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అలువాల ఉమేష్ చందర్ ను నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ నూతన కమిటీ లకు ఎన్నికైన అలువాల ఉమేష్ చందర్ మాట్లాడుతూ మాపై నమ్మకంతో ఇచ్చిన పదవికి సరైన న్యాయం చేస్తూ,సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని బయటకు తీస్తూ, సమాచార హక్కు చట్టం గురించి పౌరులకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలను చేపడతామని చెప్పారు. అదే విధంగా మా నియామకానికి సహకరించిన సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి లకు రాష్ట్ర కమిటీకి ,జిల్లా కమిటీ లకు నాయకులకు ధన్యవాదాలు తెలిపారు...

## యాసంగిలో కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ ఆయకట్టు రైతులకు సాగునీరు అందిస్తాం




**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి డిసెంబరు 14:** మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ లో కోయిల్ సాగర్ ఆయకట్టు రైతులకు యాసంగిలో సాగునీరు అందించేందుకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ఇరిగేషన్ శాఖ అధికారులు అనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ కోయిల్ సాగర్ ప్రాజెక్టు కింద ఆయకట్టు రైతులకు ఈ యాసంగిలో 5 విడతలుగా సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు . తొలివిడత డిసెంబర్ 25 న నీటిని విడుదల చేస్తామని తెలియజేశారు.

## ప్రమాదవశాత్తు గడ్డి వాము దగ్ధం

- పశువులు ఆకలితో అలమటిస్తాయి
- పశుగ్రాసం కొనడానికి ఆర్థిక స్తోమత లేదు
- ఆస్తి నష్టం ఒక లక్ష యాభై వేలు
- ప్రభుత్వ ఆదుకోవాలి బాధితులు





**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 14:** వనపర్తి జిల్లా మదనా పురం మండలం తీర్మాలయాపల్లి గ్రామంలో ఖాళీ స్థలంలో బొగ్గు చిన్న బుర్రన్న,శ్రీను పశువుల ,గేదెల మేత కోసం 20 ఎకరాల గడ్డిని నిల్వ చేశాడు.శనివారం మధ్యాహ్నం గడ్డివాము నుంచి ఆకస్మికంగా మంటలు రావడాన్ని గ్రామస్థులు, బాధితులు గుర్తించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. మంటలను అగ్నిమాపక సిబ్బంది ఇన్చార్జి దేవేందర్ రెడ్డి,శివప్రసాద్,ఉదయ్ కుమార్,బాలరాజు మంటలను అదుపు చేసి ఆర్పారు.ఈ ప్రమాదంలో రూ. ఒక లక్ష యాభై వేలు ఆస్తి నష్టం జరిగిందని ,దీంతో మంటలు ఆర్పే లోపు పశుగ్రాసం కాలి బూడిదై పోయింది.తన పశువులు ఆకలితో అలమటిస్తాయని, తిరిగి పశుగ్రాసం కొనడానికి ఆర్థిక స్తోమత లేదని,పేద కుటుంబానికి చెందిన తనను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు బొగ్గు చిన్న బుర్రన్న వేడుకుంటున్నారు.

## రాజీ మార్గమే రాజ మార్గము




**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి డిసెంబర్ 14** :సుప్రీంకోర్టు లోక్ అదాలత్ ద్వారా పెండింగ్ కేసులను పరిష్కరించుకోవచ్చని మెట్ పల్లి సీనియర్ సివిల్ కోర్టు జడ్జి శ్రీ నాగేశ్వరరావు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మెట్ పల్లి సీనియర్ సివిల్ కోర్టు జడ్జి శ్రీ నాగేశ్వర రావు మాట్లాడుతూ కోర్టుల్లో పెండింగ్ కేసులను కక్షిదారులు లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకోవచ్చని తద్వారా ఖర్చులు ఆదా చేసుకోవచ్చని తెలిపారు ఈ జాతీయ లోక్ అదాలత్ లో పెండింగ్ లో ఉన్న పలు సివిల్ క్రిమినల్ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు చెక్ బౌన్స్ కేసులు బ్యాంకు కేసులు పరిష్కారం అయ్యాయని తెలిపారు ఈ కార్యక్రమంలో మెట్ పల్లి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి అరుణ్ కుమార్ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రణయ్ డిఎస్పి రాములు కమిటీ సభ్యులు వెంకటస్వామి శంకర్ రెడ్డి ఏజిపి హఫీజ్ ఉపాధ్యక్షుడు రాంబాబు న్యాయవాదులు వెంకటేశ్వర్లు శ్రీనివాస్ శేఖర్ భానుమూర్తి జగన్ మానస రమేష్ సునీల్ ప్రతాప్ భూషణ్ రాజేశ్వర్ వెంకటేష్ సిఐ నిరంజన్ రెడ్డి ఎస్సై లు కిరణ్ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ప్రణవ్ బాబు చేతుల మీదగా సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ



**షణ్ముఖ వెలుగు వీణ వంక డిసెంబర్ 14** :వీణ వంక మండలంలోని ఇటీవల అనారోగ్యానికి గురి అయి చికిత్స నిమిత్తం తెలంగాణ ప్రభుత్వానికి హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితెల ప్రణవ్ బాబు వద్ద దరఖాస్తు చేసుకోగా వారికి రాష్ట్ర ప్రభుత్వం నుండి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో ఈ చెక్కులు మంజూరు అయ్యాయి మండలంలోని ఎలబాక గ్రామానికి చెందిన తెడ్ల అశోక్ సీఎం ఆర్ఎఫ్ చెక్ 20.000 లస్మక్క పల్లి గ్రామానికి చెందిన బొంకురి రాజయ్యకు 60.000 గన్ముక్కుల గ్రామానికి చెందిన గుడిపాటి జన్నమ్మ 35.000 కొలిపాక లచ్చమ్మ 60.000 చెక్కులను హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితెల ప్రణవ్ బాబు చేతుల మీదిగా చెక్కు లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ సాహెబ్ హుస్సేన్, నాయకులు కట్కూరి ఉపేందర్ రెడ్డి, గెల్లు శ్రీనివాస్, కంకణాల జగదీశ్వర్ రెడ్డి గొట్టే రాజయ్య, మార్కెట్ డైరెక్టర్ నల్లగొని సతీష్ తదితరులు పాల్గొన్నారు,

## గురుకుల విద్యార్థుల మెనూ చార్జీ లు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే





**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు డిసెంబర్ 14:** గురుకుల విద్యార్థులకు మెను ఛార్జీలు పెంచిన ఘనత రేవంత్ రెడ్డి సర్కార్ కే దక్కుతుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామే లు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టి, బీసీ గురుకుల లో మెస్ చార్జీలు పెంచిన సందర్భంగా అడ్డ గూడూరు మండల కేంద్రంలో మంగమ్మ గూడెం గురుకుల పాఠశాలను శనివారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామే లు సందర్శించారు. పాఠశాలలోని విద్యార్థులు ఎంతమంది ఉన్నారని ఎంతమంది హాజరయ్యారని ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకొని పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థులు చదువుకునే తరగతి గదులను, వంట గదులను , కూరగాయలను, పప్పు దినుసులను ఇతర సామగ్రి ను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు పెంచిన మెనూ డైట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామే లు మాట్లాడుతూ..గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ పాలనలో పదేళ్లుగా విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచలేదన్నారు. గురుకుల పాఠశాల విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. నా సొంతం మండలంలోని ఉన్న గురుకుల పాఠశాలను రాష్ట్రంలోనే ముందు వరుసలో ఉండే విధంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ బి విజినా చౌదరి ఎంపీడీవో శంకరయ్య, తహశీల్దార్ శేషగిరిరావు, ఎంఈఓ సబిత , ఎంపీ ఓ ప్రేమలత, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రవీణ్ కుమార్, కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, మోత్కూరు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, నిమ్మనగోటి జోజి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పోలే బోయిన లింగ యాదవ్, ఇటికాల చిరంజీవి,బాలెంల సాగర్, చిత్తలూరు సోమయ్య, బాలెంల సైదులు, తదితరులు పాల్గొన్నారు

## ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కార్మికులకు అండగా ఉంటా:ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి





**షణ్ముఖ వెలుగు సిటీ ప్రతినిధి డిసెంబర్ 14:** ఉప్పల్ నియోజకవర్గ మల్లాపూర్ డివిజన్ లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ జెండా ఆవిష్కారం కార్యక్రమం యూనియన్ అధ్యక్షుడు వేముల మారయ్య ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతు ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో పనిచే సే నాన్ టీచింగ్ స్టాఫ్, డ్రైవర్లు, స్వీపర్లు, అటెండర్లు తదితర కార్మికులకు యాజమాన్యంతో మాట్లాడి మెరుగైన వేతన ఒప్పందం చేస్తామని, ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించడానికి కృషి చేస్తానని, అన్ని రకాల సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. యూనియన్ అద్యక్షులు వేముల మారయ్య మాట్లాడుతు కార్మికులకు అందుబాటులో ఉంటూ ఎమ్మెల్యే సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.నారాయణ మాట్లాడుతు బి ఆర్ టి యు నాయకత్వం సంపూర్ణ మద్దతు కార్మికులకు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కనీస వేతనాల సలహా మండలి మాజీ చైర్మన్ నారాయణ,కార్పొరేటర్లు పన్నాల దేవేందర్రెడ్డి, ప్రభుదాస్,నాయకులు హమాలీ శ్రీనివాస్,డిపిఎస్ స్కూల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మధుగౌడ్, నాయకులు నగేష్, రాందాస్, అశోక్,రజిత,స్వర్ణలత, నాగమణి,బిఆర్ టి యు నాయకులు రామాంజనేయులు సాతం రమేష్,మారుతీరావు, యాకస్వామి, బాల నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు

# కుల సంఘాలకు ప్రొసీడింగ్ పత్రాలు అందజేసిన జువ్వాడి నర్సింగ్ రావు





**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి డిసెంబర్ 14:** కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో మెట్ పల్లి పట్టణం లోని కుల సంఘాల కమ్యూనిటీ భవనాలు అభివృద్ధి పనులకు డ్రైనేజీ సిసి అభివృద్ధి పనులకు ఎస్ డి ఎఫ్ నిధుల నుండి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు పత్రాలు అందజేసి కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో నాలుగు కోట్ల 64 లక్షల ఎస్ డి ఎఫ్ నుండి నిధులు మంజూరు అయ్యాయని మెట్ పల్లి పట్టణంలో 46 లక్షల రూపాయలు మంజూరయ్యాయన వాటిని సంఘం కమిటీ భవనాలకు ప్రొసిడింగ్ లెటర్స్ ఇవ్వడం జరిగిందని, అనంతరం నిర్మాణ అభివృద్ధి పనులు ప్రారంభించడం జరిగింది అని కొన్ని డ్రైనేజీ లకు సీసీ రోడ్లకు నిధులు మంజూరు కాగా వాటిని ఈరోజు ప్రారంభించడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగనే అభివృద్ధిపై దృష్టి సారించిందని ఇది ప్రజా పాలన ప్రభుత్వము ప్రజలకు లబ్ధి చేకూర్చే పథకాలతో ముందుకు సాగుతుందని ప్రతి పక్షాలు ఓర్వలేక అనవసరంగా రాద్ధాంతం చేస్తుందని ప్రజలు గ్రహిస్తున్నారని అలాగే ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరుగుతుందని ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అర్హులకు ఇవ్వడం జరుగుతుందని దీనిని పేద ప్రజలను పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ కాంగ్రెస్ పార్టీ మెట్ పల్లి పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, కౌన్సిలర్ రాజయ్య ,ఎర్రోళ్ల హనుమాండ్లు యువజన కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షుడు పెంట ప్రణయ్ మెట్ పల్లి మండల అధ్యక్షుడు తిప్పి రెడ్డి అంజిరెడ్డి మాజీ జడ్పిటిసి,ఆకుల లింగారెడ్డి ఎండి షాకీర్, జెట్టి లక్ష్మణ్ దానవేని గంగరాజు నారాయణ యాదవ్ మల్లయ్య యాదవ్ తుమ్మనపల్లి రాంప్రసాద్ గాజా రాజారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు

## విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట: వొడితల ప్రణవ్

**కాస్మోటిక్,కామన్ డైట్ చార్జీల పెంపు హర్ష దాయకం**

**కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్**






**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి డిసెంబరు 14:** కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగానికి పెద్దపీట వేస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం స్థానిక కేసీ క్యాంపు లోని మహాత్మ జ్యోతిరావు పూలే,మైనార్టీ గురుకుల పాఠశాలలో కాస్మోటిక్ చార్జీల పెంపు,కామన్ డైట్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని,విద్యార్థుల సమస్యలను నేరుగా మా వద్దకు తీసుకురావాలని కోరారు. విద్యారంగ అభివృద్ధి విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ప్రభుత్వం వచ్చిన వెంటనే వైద్య,విద్య రంగాలకు అధిక నిధులు కేటాయించామని అన్నారు. విద్యార్థుల భోజన సదుపాయం విషయంలో గత ప్రభుత్వానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి చాలా తేడా ఉందని,డైట్,కాస్మోటిక్ చార్జీల పెంపు చరిత్రాత్మక ఘట్టమని తెలిపారు.వసతి గృహాల్లో ఉంటూ చదువుకునే విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఉన్నత చదువులు చదివి వివిధ రంగాల్లో అత్యున్నత స్థానాల్లో ఉన్న వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

గత ప్రభుత్వం విద్యార్థుల కాస్మోటిక్,డైట్ చార్జీలను 15 సంవత్సరాలుగా పెంచలేదని, గతంలో ఎన్నడూ లేనివిధంగా గురుకులాల అభివృద్ధితో పాటు పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం పాటు పడుతుందని పేర్కొన్నారు. అనంతరం వసతి గృహాల్లోని వంట గది,డైనింగ్ హాల్, తరగతి గదులను ఆయన పరిశీలించారు. అలాగే మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థినిలు డప్పు చప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. విద్యార్థులు మొదట విషయ పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలని తద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రభుత్వం మీద బురద చల్లే ప్రయత్నం మానుకోవాలి

విద్యార్థుల భోజన విషయంలో తమ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని ప్రణవ్ అన్నారు.భోజన విషయంలో ఏదైనా సందిగ్ధం ఉంటే నేరుగా పిల్లలతో కలిసి భోజనం చేసి మాట్లాడాలని సూచించారు.తప్పుడు ప్రచారాలు మానుకొవాలని మరొక్కసారి హెచ్చరించారు. పిల్లల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తల్లి లాగా చూస్తుందని అన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యా వైద్యానికి తొలి ప్రాధాన్యత

**ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**






**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి డిసెంబర్ 14**

కాంగ్రెస్ ప్రభుత్వంలోనే విద్యా వైద్యానికి తొలి ప్రాధాన్యత ను ఇస్తుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణం లోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల విద్యాలయాన్ని ఎమ్మెల్యే దొంతి శనివారం పరిశీలించారు.విద్యార్థులతో కలిసి భోజనం చేసి విద్యార్థులు వారి తల్లిదండ్రులు తో చర్చా గోష్ఠి నిర్వహించారు

అనంతరం ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి రాబోయే తరానికి ఆదర్శంగా నిలవాలన్నారు. త్వరలో గురుకులాల కు అద్దె భవనాల సమస్యను నిర్మూలిస్తామన్నారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నామని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత కల్పించడం లో భాగమే విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం కోసం మిస్ చార్జీలు కాస్మెటిక్ చార్జీలు 40 శాతం పెంచి ఇవ్వడం జరుగుతుందని వివరించారు.గత 10 సంవత్సరాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన చార్జీ లనే నిన్నటి వరకు సాగించారని బిఆర్ఎస్ ప్రభుత్వంలో విద్యార్థినీ విద్యార్థులకు పుష్టికరమైన భోజనం అందించే పరిస్థితి లేదన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల విద్య పట్ల చిత్తశుద్ధితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సేవలందిస్తున్నామని అన్నారు. అద్దె భవనంలో నిర్వహిస్తున్న గురుకులాలను శాశ్వత ప్రభుత్వ భవనాలు నిర్మించి విద్యార్థులకు సకల సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు నిర్వహించిన సాంప్రదాయ నృత్యాలు తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మంగ స్పెషల్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ కౌన్సిలర్ లు బత్తిని రాజేందర్ శీలం రాంబాబు పి ఎస్ ఎస్ సి చైర్మన్ బొబ్బల రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త ఒక సైనికుని వలె పని చేయాలి

**కిషన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరువేద మహిపాల్ రెడ్డి**



**షణ్ముఖ వెలుగు జమ్మికుంట డిసెంబరు 14 :** బిజెపి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త ఒక సైనికుని వలె పని చేయాలని కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి అన్నారు. జమ్మికుంట పట్టణంలోని పలు బూత్ కమిటీలను వారి సమక్షంలో వేయడం జరిగింది. ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకు భారతీయ జనతా పార్టీ పుంజుకుంటుందని దానికి నిదర్శనమే పెద్ద ఎత్తున బిజెపి సభ్యత నమోదుకు వస్తున్న ఆదరణ అని తెలిపారు. ఇప్పటికే 14 కోట్ల పైచిలుకు సభ్యత్వాలు తో ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించిందని తెలంగాణ రాష్ట్రంలో కూడా లక్షలాది సభ్యత్వాలు జరిగాయని పెద్ద ఎత్తున యువత మహిళలు సభ్యత్వ నమోదు తీసుకున్నారని బూత్ కమిటీ ఎన్నికల్లో కూడా యువత మహిళలు పోటి పడుతున్నారని మహిపాల్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను తీవ్రంగా మోసం చేస్తుందని మైహిపాల్ రెడ్డి మండిపడ్డారు. ఈ విషయాలను ప్రజలకు తెలియజేయడం కోసం బిజెపి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ సీటు బిజెపి గెలుపు ఖాయమని మహిపాల్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, పల్లపు రవి, కంకణాల రమ రెడ్డి అప్పం మధు యాదవ్ ఇ టికాల స్వరూప కొలకాని రాజు మోదం రాజు రావుల శ్రీనివాస్ బూత్ అధ్యక్షులు బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా శాఖలో సమగ్ర సమ్మె ముసలం

**- రాష్ట్ర వ్యాప్తంగా నిలిచిన విద్యా సేవలు**
**- త్వరలో సమ్మె యోచనలో ఎండీఎం వర్కర్లు**

**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి డిసెంబరు 14:** రాష్ట్ర వ్యాప్తంగా విద్యా శాఖ లో భాగమైన సమగ్ర శిక్షా అభియాన్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు సమ్మె చేస్తుండడం తో విద్యా కార్యకలాపాలు దాదాపు నిలిచిపోయాయి.ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పీసీసీ అధ్యక్షుని హోదాలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.ఛాయ తాగినంత సేపట్లోనే సమస్యను పరిష్కరిస్తానని తెలిపిన వారే ప్రభుత్వంలో ఉండిన నేపథ్యంలో పరిష్కారం చూపకపోగా ఉద్యోగులకు ప్రత్యామ్నాయంగా మిగులు ఉపాధ్యాయులతో పని చేయించుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది.విద్యా హక్కు చట్టం ప్రకారం ఉపాధ్యాయులు బోధన తప్పితే మరో పని చేయుటకు ఆస్కారం లేనందున ప్రభుత్వమే నిబంధనలు ఉల్లంఘిస్తే అనేక విమర్శలు వచ్చే అవకాశం ఉంది.
ప్రభుత్వాలు కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనాలు ఇవ్వకుండా శ్రమ దోపిడీ చేస్తున్నాయని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో క్రమబద్ధీకరణ, మినిమం టైం స్కేల్ అమలు చేయాలని సమ్మె చేస్తున్నారు.

**రెంటి కి చెడ్డ రేవడి లా :**
సమగ్ర శిక్షా అభియాన్ అనేది కేంద్ర ప్రభుత్వం ద్వారా విద్యా కార్యకలాపాలు నిర్వహించే ఒక స్కీం. ఈ స్కీమ్ ద్వారా దేశంలోని అన్ని రాష్ట్రాలకు నిధులు కేటాయించి విద్యా విధానాలు అమలు చేస్తున్నాయి.60 :40 నిష్పత్తిలో కేంద్రం రాష్ట్రం వాటాలు ద్వారా నిధులు కేటాయించి విద్యాభివృద్ధికి చర్యలు తీసుకుంటారు.రాష్ట్ర వ్యాప్తంగా 19350 పై చిలుకు ఉద్యోగులు ఈ పథకం కింద పనిచేస్తుండగా వరంగల్ జిల్లాలో 500లకు పైగా ఉద్యోగులు ఉన్నారు. కేంద్ర పథకం అని రాష్ట్రాలు రాష్ట్రాల వాటా ఉంది. ఆ ప్రాంతంలోని ఉద్యోగులే కాబట్టి రాష్ట్రమే భాధ్యత తీసుకుంటుంది అని కేంద్రం చిన్నచూపు చూడడంతో ఈ ఉద్యోగుల సంక్షేమం కోసం ఆలోచన చేసే వారు లేక రెంటికీ చెడ్డ రేవడిలా మారింది. దేశ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మెరుగవ్వాలంటే నాణ్యమైన విద్యా విధానాలు ఉన్నత ప్రమాణాలు పాటించాలి. విద్యా వ్యవస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల దయనీయ పరిస్థితి చూస్తుంటేనే ప్రభుత్వాలకి విద్యా వ్యవస్థ ను మెరుగు పర్చడం పైన ఎంత చిత్త శుద్ధి ఉందో అర్థం అవుతుంది.

**సమ్మె నేపథ్యం :**
శతాబ్దాలుగా పనిచేస్తూ కూడా కనీస వేతనాలు పొందని క్రమంలో విసిగి వేసారిన ఉద్యోగులు రాష్ట్ర వ్యాప్తంగా గత ప్రభుత్వ హయాంలో సెప్టెంబర్ 2023 లో నెల రోజుల పాటు ఉధృతంగా పోరాటం చేశారు. ఎన్నో అడ్డంకులు ఎదురైనా కూడా ఎదురొడ్డి పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం స్పూర్తిగా ఏకశిలా పార్కు వేదికగా తమ గళం వినిపించారు. ఈ క్రమంలో ఇప్పుడు ప్రభుత్వం లో ఉన్న ఎమ్మెల్యే లు మంత్రులు సైతం ప్రతిపక్ష నాయకులుగా వచ్చి తమ మద్దతును ప్రకటించారు. సాక్షాత్తు ఇప్పటి సీఎం రేవంత్ రెడ్డి దీక్షా శిబిరానికి విచ్చేసి "మన ప్రభుత్వం వచ్చిన వెంటనే చాయ్ తాగినంత సేపటి లో మీ సమస్య పరిష్కారం అవుద్ది" అని ప్రకటించారు. దీనితో ఉద్యోగులు అందరూ కొత్త ప్రభుత్వంలో తమ బతుకులు బాగైతాయని ఆశించారు. కానీ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం విజయోత్సవాలు నిర్వహిస్తున్నప్పటికీ తమకు ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తు సమ్మె ద్వారా ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేస్తున్నారు.




**క్రమబద్ధీకరణ- టైం స్కేల్ లక్ష్యం :**
రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా జిల్లా కలెక్టర్ ఉత్తర్వులతో నియమితులై అన్ని రకాల ఉన్నత విద్యార్హతలు కలిగి ఉండి కనీస వేతనాలు నోచుకోకుండా సమగ్ర శిక్షా అభియాన్ లో ఉద్యోగం చేస్తూ తమ భవిష్యత్ ను తాకట్టు పెట్టారు.దశాబ్దాలుగా వెట్టి చాకిరి చేస్తున్న వీరు మొదటగా తెలంగాణ వస్తే కాంట్రాక్టు వ్యవస్థ లేకుండా ప్రతి ఒక్కరిని క్రమబద్ధీకరణ చేస్తారన్న ఆశతో ఉన్నారు. కానీ రాష్ట్రాలు ప్రభుత్వాలు మారిన తర్వాత కూడా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. వీరి జీవితాల్లో ఎలాంటి పురోగతి లేదు. విద్యా శాఖలో కేజీ బీవీ యూ ఆర్ ఎస్ లలో ఉపాధ్యాయ నాన్ టీచింగ్ సిబ్బంది తో పాటు మండల విద్యా వనరుల కేంద్రంలో పాఠశాలల్లో రాష్ట్ర విద్యాశాఖ జిల్లా విద్యాధికారి కార్యాలయంలో వివిధ హోదాల్లో ఎస్.ఓ సీఆర్టీ పీజీ సీఆర్టీ ఎం.ఐ. ఎస్ సిసిఓ ఐఈఆర్పి సిఆర్పి పీటీఐ సిస్టం అనలిస్ట్ ఏ పీఓ మెసెంజర్ అటెండర్ ఇలా అనేక హోదాల్లో విద్యా శాఖ కార్యక్రమాలను తమ భుజాలపై మోస్తున్న క్షేత్ర స్థాయి సిబ్బంది పై ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ వహించి క్రమబద్ధీకరణ చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.వారి హోదా లకు అనుగుణంగా కనీస వేతన స్కేల్ అమలు చేయాలని కోరుతున్నారు.

**ఉపాధ్యాయ సంఘాల మద్దతు:**
ఒక మండల విద్యాభివృద్ధి లో ఉపాధ్యాయుడి పాత్ర ఎంత ముఖ్యమో అంకిత భాగంతో పనిచేసే నాన్ టీచింగ్ సిబ్బంది పాత్ర ఎంతో ఉంటుంది. ఉపాధ్యాయులకు బోధన తప్పితే బోధనేతర పనులు అప్పగించకూడదు. మండల విద్యా వనరుల కేంద్రంగా ఎంఈఓ పరిధిలో పనిచేసే ఈ కాంట్రాక్టు ఉద్యోగులు మండల విద్యా వనరుల కేంద్రం ద్వారా విద్యా కార్యక్రమాలు అమలు, ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా తమకు కేటాయించిన పనిని సక్రమంగా గడువులోగా పూర్తి చేస్తారు.ఇటు విద్యాశాఖ అధికారులకు ఉపాధ్యాయులకు మధ్య వారధిగా ఉండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న విద్యా కార్యక్రమాలను అమలు అయ్యేలా చూస్తారు. పాఠశాలల నుండి రిపోర్టులు ఎప్పటికప్పుడు సేకరించి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అధికారులకు తద్వారా సమాజానికి విద్యా సమాచారం అందించడంలో కాంట్రాక్ట్ ఉద్యోగుల పాత్ర భాగస్వామ్యం 90 శాతం ఉంది. సమ్మె కారణంగా విద్యా వనరుల కేంద్రం తలుపులు మూత పడడం వలన విద్యా కార్యకలాపాలు నిలిచిపోయాయి. ప్రభుత్వం అపార్ ఐడీ ను ప్రవేశ పెట్టి విద్యార్థి సమగ్ర సమాచారం అందులో నిక్షిప్తం చేసేందుకు చర్యలు తీసుకుంది. కానీ సమ్మె కారణంగా ఈ విషయంలో పురోగతి లేదు. మధ్యాహ్నం భోజన పథకం అమలు కూడా సందిగ్ధంలో ఉంది. బిల్లుల చెల్లింపు కూడా ఆలస్యం కానుంది. మధ్యాహ్న భోజనం అమలు తీరు ప్రశ్నార్థకంగా మారింది. ఎంఈఓ ఒక్కరే అన్ని పనులు చేయాల్సి రావడంతో వారిపై భారం పడుతోంది. ఉపాధ్యాయుడి తో కాంట్రాక్టు ఉద్యోగుల పనిని చేయించుకోవాలని అధికారులు సూచిస్తున్నట్లు తెలుస్తోంది. కానీ విద్యా హక్కు చట్టం ప్రకారం ఉపాధ్యాయుడు బోధన మాత్రమే చేయాలి.
ఉపాధ్యాయ సంఘాలు కూడా వీరికి మద్దతుగా నిలుస్తున్నాయి. ఈ క్రమంలో వారు ప్రత్యామ్నాయం గా కాంట్రాక్ట్ ఉద్యోగుల విధులు నిర్వహించటానికి ముందుకు రాక పోవచ్చు.తమకు వేరే విధులు అప్పగించటాన్ని స్వచ్ఛందంగా వ్యతిరేకించచ్చు.

**విద్యా శాఖలో మరో సమ్మె!:**
పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అందించే ఏజెన్సీ లు సైతం గడిచిన రెండు మూడు రోజుల నుండి రాస్తా రోకో లకు శ్రీకారం చుట్టాయి. ఇప్పటికే నష్టం వస్తుందని ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేస్తుండగా మెనూ ప్రకారం అందించలేని స్థితి పెరిగిన నిత్యావసరాల ధరలతో ఉంది. ఇందుకు తోడు గుడ్డు రేట్ మార్కెట్లో 7-8 రూపాయలు ఉండగ వీరికి 5 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారు. దీనితో నష్టాలే తప్పితే రోజు కూలీ కూడా గిట్టుబాటు కావడం లేదు. ఇప్పటికే ముందుగా పెట్టుబడి పెడుతూ 4-5 నెలల తరబడి బిల్లుల కోసం ఎదురుచూస్తున్న వీరు కూడా తమ డిమాండ్ల సాధన కోసం రోడ్డెక్కే పరిస్థితులు నెలకొన్నాయి.
ఇప్పటికే సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె తో ఇబ్బందులు పడుతున్న విద్యా శాఖ అధికారులు వీరు కూడా బడి మాని రోడ్డు ఎక్కితే పరిస్థితి ఏంటి అన్న ప్రశ్న తలెత్తుతుంది.ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలని, ఎస్ఎస్ఏ అంటే సమగ్ర శిక్షా అభియాన్ మాత్రమే కాదని ఎస్ ఎస్ ఏ అంటే సాదుకుంటారో సంపుకుంటారో ఆదుకుంటారో తేల్చండి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## మల్లాపూర్ ప్రభుత్వ బీసి బాలుర వసతి గృహాన్ని తనిఖీలు చేసిన మేయర్ కమిషనర్ లు



**- విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్న మేయర్ తోటకూర అజయ్ యాదవ్.**
**- డైట్,కాస్మోటిక్ చార్జీల పెంపు పై హర్షం వ్యక్తం చేసిన విద్యార్థులు**



**షణ్ముఖ వెలుగు సిటీ ప్రతినిధి డిసెంబరు 14:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం మేడ్చల్ జిల్లా మల్లాపూర్ లోని ప్రభుత్వ బీసి బాలుర వసతి గృహాన్ని బోడుప్పల్ నగర మేయర్ తోటకూర అజయ్ యాదవ్,మున్సిపల్ కమిషనర్ రామ లింగం తో కలిసి తనిఖీలు చేశారు. నూతన మెనూ ను ఆవిష్కరించారు. అనంతరం వసతి గృహాల పరిసరాలను, మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి విద్యార్థుల న్యాయమైన భోజనం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. వారు అందుస్తున్న ఆహారం, వసతి పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారువిద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్ళు, పాఠశాలల్లో విద్యార్థులకు అందించే భోజనం,అల్పాహారం కలుషితం కాకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వార్డెన్ కు సూచించారు.విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. భోజనం వండడానికి ముందే ప్రతీ రోజు క్రమం తప్పకుండా ఆహార పదార్థాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, నాసిరకం, నాణ్యతా లేమితో కూడిన పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించకూడదని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వార్డెన్ రవిందర్,కార్పొరేటర్ కుంభం కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పెద్ద పీట

**మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్**






**షణ్ముఖ వెలుగు జమ్మికుంట డిసెంబరు 14 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తుందని మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ అన్నారు. శనివారం రోజున స్థానిక బీసీ వెల్ఫేర్ పాఠశాలలో కాస్మోటిక్ చార్జీల పెంపు, కామన్ డైట్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భోజన సదుపాయం విషయంలో డైట్,కాస్మోటిక్ చార్జీల పెంపు చరిత్రాత్మక ఘట్టమని తెలిపారు. వసతి గృహాల్లో ఉంటూ చదువుకునే విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఉన్నత చదువులు చదివి వివిధ రంగాల్లో అత్యున్నత స్థానాల్లో ఉన్న వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు అనంతరం వసతి గృహాల్లోని వంట గది, డైనింగ్ హాల్, తరగతి గదులను ఆయన పరిశీలించారు. విద్యార్థులు మొదట విషయ పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలని తద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారని అన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా రిజిస్టర్ బి ప్రవీణ్ కుమార్, మండల విద్యాధికారి హేమలత, ప్రిన్సిపాల్ సిఎచ్ లచయ్య, పేరెంట్ కమిటీ సభ్యులు రజినీకర్, లావణ్య కమిషనర్ మొహమ్మద్ ఆయాజ్, సౌందర్య హాస్టల్ వార్డెన్, విద్యార్థులు పాల్గొన్నా రు,


## కే జి బి వి పాఠశాలను తనిఖీ చేసిన ఎం ఈ ఓ

**విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మండల విద్యాధికారి**
**ఆహార నాణ్యత పరిశీలన**



**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట ప్రతినిధి డిసెంబరు 14:** ఎల్లారెడ్డి పేట మండలంలోని అల్మాస్ పూర్ కేజీబివి పాఠశాలను స్థానిక ఎంఈఓ గాలి పెల్లి కృష్ణ హరి తనిఖీలు చేశారు. హాస్టల్ లో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి ఆహారం రుచిగా నాణ్యతగా వుందో లేదని పరిశీలించారు. అక్కడి వంట గది పరిశీలించిన ఎంఈఓ భోజనం రుచిగా వుండేలా చూడాలని,నాణ్యత గా వుండాలని,శుభ్రత పాటించి విద్యార్థులకు అందించాలని వంట చేసే వారికి సూచించారు.

## టివి 9 జర్నలిస్టు రంజిత్ పై దాడి చేసిన మోహన్ బాబు ను కఠినంగా శిక్షించాలి




**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి డిసెంబరు 14:** జల్ పల్లి లోని మంచు మోహన్ బాబు ఫాం హౌస్ లో టీవీ 9 జర్నలిస్టు రంజిత్ పై జరిగిన దాడిని ఖండిస్తూ శనివారం మేడిపల్లి భీమారం మండలాల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మేడిపల్లి మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై శ్యామ్ రాజు కు ఫిర్యాదు చేశారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నోముల నరసింహ రెడ్డి ప్రధాన కార్యదర్శి చింతకింది లక్ష్మీపతి ఉపాధ్యక్షులు మార్గం మహేష్, బక్కూరి నరేష్ రహీం కుందారపు ప్రభాకర్ ప్రవీణ్ ఆంజనేయులు, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన వల్లంపల్లి మాజీ సర్పంచ్ వెల్మ సమత-నవీన్ రెడ్డి



**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి డిసెంబరు 14:** వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ల సహకారంతో, మేడిపల్లి భీమారం మండలాల అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ఏనుగు రమేష్ రెడ్డి ల ప్రోత్సాహంతో, వల్లంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వెల్మ సమత నవీన్ రెడ్డి గ్రామంలోని ఐదుగురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందచేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందుకున్న వారిలో వల్లంపల్లి గ్రామానికి చెందిన కోటే లక్ష్మి ( 52000/-), కోటె బుచ్చిరెడ్డి (60000/- ) , లోకిని రాకేష్ ( 20000/-) , ధనిశెట్టి ఎల్లయ్య ( 25000/-) , గోలి నగేష్ ( 11000/-) లకు మొత్తం ల విలువ గల చెక్కులను గ్రామ కాంగ్రెస్ కార్యకర్తల ఆధ్వర్యంలో పంపిణి చేశారు ప్రజా ప్రభుత్వం లో ఆరోగ్యానికి సంక్షేమానికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని, ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థికంగా ఇబ్బందులలో ఉన్న వారికి ఒక వరంలా ఉందని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలియజేశారు
ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు వద్దె రాంరెడ్డి, మాజీ సర్పంచ్ వెల్మ సమత-నవీన్ రెడ్డి, ఉపాధ్యక్షులు జిల్లా రమేష్, మాజీ సర్పంచ్ గౌరీ దశరథం, సందెల తిరుపతి కొప్పెల కృష్ణారెడ్డి, దర్శనాల లక్ష్మి నర్సయ్య, బద్దం రాజేశ్వర్ రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## దేశంలో ఈ నాలుగు రాష్ట్రాల్లోనూ అత్యధిక రోడ్డు ప్రమాదాలు..!

రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే దేశంలోని నాలుగు రాష్ట్రాల వివరాలను కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో గడ్కరీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో ఏటా 1,78,000 మంది ప్రాణాలు కోల్పోతున్నారని, వీరిలో 60 శాతం మంది 18-34 ఏళ్ల మధ్య వయస్కులేనని తెలిపారు. 2024 చివరి నాటికి ప్రమాదాలు, మరణాలు 50 శాతం తగ్గుతాయని తాను చెప్పానన్నారు. ప్రమాదాల సంఖ్య తగ్గింపు విషయాన్ని పక్కనపెడితే.. పెరిగిందన్న విషయం ఒప్పుకోవడంలో తనకు ఎలాంటి సందేహం లేదన్నారు. ప్రభుత్వం తరఫున ఎంత చేసినా ఇప్పటికీ చాలా మంది ప్రజలు చట్టానికి భయపడడం లేదన్నారు. అత్యధిక రోడ్డు ప్రమాదాలు నమోదవుతున్న రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్ ముందున్నది. ఉత్తరప్రదేశ్‌లో 23,652, తమిళనాడులో 18,347, మహారాష్ట్రలో 15,366, మధ్యప్రదేశ్‌లో 13,798 ప్రమాదాలు జరిగాయన్నారు.

## కేంద్రంలో ప్రభుత్వాన్ని రద్దు చేసి మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి: అఖిలేష్ యాదవ్

**న్యూఢిల్లీ:** జమిలి ఎన్నికలకు సంబంధించిన 'ఒక దేశం, ఒకే ఎన్నిక' బిల్లు ప్రతిపాదనపై సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ మండిపడ్డారు. ఇంత హడావిడి చేస్తున్న ప్రధాని మోదీ కేంద్రంలో ప్రభుత్వాన్ని రద్దు చేసి మళ్లీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. శనివారం పార్లమెంట్‌లో రాజ్యాంగంపై చర్చ జరిగింది. ప్రధాని మోదీ హాజరై ఈ చర్చలో పాల్గొని ప్రసంగించారు. కాగా, అఖిలేష్ యాదవ్ ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' ప్రతిపాదనపై మండిపడ్డారు. 'ఈ నివేదికలో 2,000 పేజీలు ఉంటాయని నేను అనుకుంటున్నా. నివేదిక ఏమిటో కూడా మాకు తెలియదు. 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' తీసుకురావడానికి వారు ఇంత హడావిడి చేస్తున్నారు. ప్రధాని మోడీ ఇవాళ (పార్లమెంట్‌కు) వస్తున్నారు. ప్రభుత్వాన్ని ఆయన రద్దు చేయాలి. రాజ్యాంగంపై చర్చ జరుగుతున్నప్పుడు ఇదే మంచి సమయం. మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి' అని మీడియాతో అన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com